# 5 స్టెప్ సర్క్యులర్ టాప్

*ఈ అందమైన 5 స్టెప్ సర్క్యులర్ టాప్ ని కుట్టటం ఎంతో సులభం, పైగా ఇది చక్కనిసమ్మర్ డ్రెస్ కూడా.*





## కావాల్సిన మెటీరియల్

60 అంగుళాల వెడల్పు గల 2.5 మీటర్ల గుడ్డ/క్లాత్
5 స్టెప్పుల టాప్ టెంప్లేట్
మార్కర్
స్కేల్
కత్తెర
పిన్నులు
ఉషా జనోమ్ రోల్డ్ హెమ్ ఫూట్
ఇంకా దారం

ఇక దీన్ని మొదలుపెడదాం, ఫ్యాబ్రిక్ ని సగానికి మడిచి ఆ తర్వాత ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా దాన్ని రెండు మడతలు వేయాలి.




## స్టెప్ 1: టెంప్లేట్ మార్కింగ్ మరియు కటింగ్

www.ushasew.com కి వెళ్ళి అందులో ఉన్న టెంప్లేట్ ని డౌన్లోడ్ చేసుకున్న తర్వాత దాన్ని దీనిపైన ఉంచాలి. ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ అంచు నిలువుగా ఉండేలా చూసుకోవాలి. దాని మీద సరిగ్గా పెట్టిన తర్వాత, టెంప్లేట కి ఫ్యాబ్రిక్స్ కి పిన్ను పెట్టుకోవాలి.
ఆ తర్వాత మార్కర్ తీసుకుని, ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ ని ట్రేస్ చేసుకోవాలి, చెయ్యి కదలకుండా చేసుకోవాలి. ఇప్పుడు పిన్నులను తీసేసి, టెంప్లేట్ ని తీసేయాలి.
ఇప్పుడు మీరు మార్కులు గీసిన దాని మీద కట్ చేసుకోవాలి. జాగ్రత్తగా, సరిగ్గా కట్ చేసుకోవాలి. దీనితో మన మొదటి స్టెప్ పూర్తైంది.






స్టెప్ 2 కి వెళ్లడానికి ముందు, ప్యాట్రన్ గురించి వివరంగా తెలుసుకుందాం. రెండు మడతలని తెరిచి, ఇప్పుడు టెంప్లేట్ కొలతలని ఒకసారి చూద్దాం. ఇది మీ టాప్ నెక్ లైన్ అవుతుంది, ఇంక ఇవేమో దాని సైడ్స్. ఇప్పుడు మనం నెక్ లైన్ ఇంకా సైడ్స్ విషయం చూద్దాం.




## స్టెప్ 2. నెక్ లైన్ ని పూర్తి చేయటం




స్టెప్ 2 కోసం, స్టాండర్డ్ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి, దానికి బదులు రోల్డ్ హెమ్ ఫూట్ ని పెట్టుకోవాలి. దీన్ని ఇక్కడ పెట్టి, నెక్ లైన్ అంచుని ప్రెస్సర్ ఫూట్ తో అలైన్ చేసుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా సాదా చేతిపని కోసం ఒక పావు అంగుళం మడుచుకోవాలి. ప్యాట్రన్ సెలక్టర్ డయల్ ని A లో పెట్టటం మాత్రం మర్చిపోకండి, అలాగే పొడవుకుట్టు కోసం స్టిచ్ లెంగ్త్ డయల్ ని 2.5 లో పెట్టుకోవాలి.



















ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్లాట్ హెమ్మింగ్ ని మొదలుపెట్టాలి, కుట్టేటప్పుడే లోపలికి మడుచుకోవాలి. నెక్ లైన్ మొత్తం అలాగే కుట్టుకోవాలి. అయిపోయింది. మీరు సరిగ్గానే కుడుతున్నారు. మీ నెక్ లైన్ ఇలా ఉండాలి.

**స్టెప్ 3: హెమ్ లైన్ ని పూర్తి చేయటం**

ఫ్లాట్ హెమ్మింగ్ వల్ల ఫ్యాబ్రిక్ పక్కలకు ఎంతో చక్కని ఫినిష్ వస్తుంది. నెక్ లైన్ లాగానే దీన్ని కూడా అదే విధంగా మళ్ళీ చేద్దాం. గుడ్డ ని పావు అంగుళం లోపలికి మడుచుకుని కుట్టటం మొదలుపెట్టాలి. క్లోత్ కి అన్నివైపులా కుట్టాలి, ఇది కొంచెం కష్టంగా ఉండొచ్చు కానీ మీరు కుట్టగలరు. అంతే అయిపోయింది. దారాలు మిగిలితే కట్ చేసుకోండి. సైడ్స్ కుట్టిన కుట్లు అలాగే నెక్ లైన్ కూడా ఈ విధంగా ఉండాలి.

**ఇక స్టెప్ 4: చంకలు/ఆమ్ హోల్స్ సిద్ధం చేయటానికి మనం ఇప్పుడు సైడ్స్ కుట్టాలి**

అలా కుట్టటానికి, మనకి టెంప్లేట్ అవసరం, అందుకని టాప్ కి ఒక సైడ్ టెంప్లేట్ ని పెట్టాలి. మధ్యలో నిలువుగా గీత గీసి ఉండటాన్ని మీరు గమనించినట్లైతే, మీరు ఇందులో చూపించిన విధంగానే క్లోత్ మీద పాయింట్స్ ని పెట్టుకోవటానికి ఆ గీతని ఉపయోగించుకోవచ్చు. ఇప్పుడు టెంప్లేట్ ని తిప్పి, మిగిలిన సగానికి ఇదే విధంగా చేయండి. ఇవే మీ మార్కులు. సులభంగా కుట్టటానికి, రూలర్ సహాయంతో రెండు వైపులా ఉన్న పాయింట్స్ ని కలిపి జాయిన్ చేస్తాం. కుట్టు నిలువు లైన్ లో ఉండేలా చూసుకోవాలి. గుడ్డ జారకుండా ఈ లైన్స్ పక్కనే ఉండటానికి బీడెడ్ పిన్నులను ఉపయోగించుకోండి. ఇప్పుడు మీరు పిన్నులు పెట్టిన భాగాన్ని కలిపి కుట్టాలి. అందుకోసం, రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి హెమ్మింగ్ కోసం ప్రెస్సర్ ఫూట్ ని పెట్టుకోవాలి, అలాగే కుట్టు పెడల్ను ని 5 కి పెట్టుకోవాలి. అది అయ్యాక, ప్రెస్సర్ ఫూట్ తో మార్క్ చేసుకున్న లైన్ సరిగ్గా ఉండేలా చూసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. ముందు కొన్ని కుట్లు వేసిన తర్వాత, రివర్స్ స్టిచ్చింగ్ కోసం రివర్స్ స్టిచ్ సెలక్టర్ ని ఉపయోగించుకోవాలి, దీనివల్ల కుట్లు అక్కడ గట్టిగా ఉంటాయి. లైన్ చివరి వరకు కుట్టటం కొనసాగించాలి. త్రెడ్ కట్టర్ తో దారాన్ని కట్ చేసుకుని, కుట్టటం ఆపి కుట్లు సరిగ్గా పడుతున్నాయా అని తనిఖీ చేసుకోవాలి, అవి ఈ విధంగా ఉండాలి. సంతృప్తి చెందిన తర్వాత, ఇంకో లైన్ ని కూడా ఇదే విధంగా కుట్టుకోవాలి.

**స్టెప్ 5: మీ నెక్ లైన్ ని అలంకరించుకోండి.**

ఇక మీ నెక్ లైన్ ని అందంగా చేసుకోవాలి, ఈ వీడియోలో చూపించినట్టుగా మీ నెక్ లైన్ ని అలంకరించుకోవడానికి మీరు మీ ఉషా 3 వే కార్డింగ్ అండ్ బీడింగ్ ఫూట్ ని ఉపయోగించుకోవాలి. దీని గురించి టుటోరియల్స్ ని చూడాలంటే మా వెబ్ సైట్ www.ushasew.com ని సందర్శించండి. ఇది ఎంతో అందంగా ఉంది కదా? ఈ 5 స్టెప్ టాప్ వేసుకుని, హెడ్ బ్యాండ్ పెట్టుకుని, ఒక జత వేలాడే చెవిపోగులు పెట్టుకుంటే మీరు ఎక్కడైనా సరే ఎంతో అందంగా కనిపిస్తారు. హోటల్స్ నుండి షాపింగ్ వరకు మీరు మీ ఫ్రెండ్స్ తో వెళ్ళినప్పుడు ఈ టాప్ మీ స్టైల్ ని ప్రత్యేకంగా చూపిస్తుంది.